
వేలుపిల్లై
సి. రామచంద్రరావు

## దీపావళి కథలపోటీలో

# మొదటి బహుమతిపొందిన కథ

రెట్టింపు బరువు వేసుకుని లారీ యీలుగుతూ కొండ ఎక్కి ఎస్టేటు పెద్దబజార్లో ఆగింది. పేరుకి పెద్దబజారు కాని ప్రాస్పర్టీ ఎస్టేటు పెద్ద బజార్లో నాలుగే నాలుగుదుకాణాలు. రెండు కిరాణా దుకాణాలు, ఒక కాఫీ "క్లబ్బు" నాలుగో దుకాణంలో ఒక భాగం మంగలి షాపు, రెండో భాగం బోళ్ళ షాపు, దుకాణాల్లో మనుషులు గుమ్మంలోనుంచి బయటికి తొంగిచూసి, "సామాన్లువచ్చాయ్" అన్నారు. డ్రైవరు దిగి గాలికి లారీ ఇంజను చల్లారడానికి బోనెట్ తెరిచిపెట్టాడు. రెండోపక్క తలుపు తెరుచుకుని గోపాల చెట్టియార్ కులాసాగా నవ్వుతూ కిందికి దూకాడు. అప్పటి కప్పుడే రోడ్డుప్రక్కల కబుర్లు చెప్పుకుంటున్న పనిలేని కుర్రాళ్ళు అయిదారుగురు లారీచుట్టూ మూగారు.

"ఏరా శనిగ్రహాల్లారా, అప్పుడే నేనొచ్చినట్టు పసికట్టేశారా?" అని గట్టిగా నవ్వాడు గోపాలచెట్టియార్. లాల్చీ జేబులో నుంచి ఒక కట్టబీడీలు పైకితీసి తలో నాలుగూ పంచిపెట్టాడు.

"అగ్గిపెట్టికూడా ఇప్పించండి" అనువుగా అడిగాడు ఒక కుర్రాడు.

"ఓరి కుక్కా, బీడీ ఇచ్చింది కాకుండా అగ్గిపెట్టికూడా తెమ్మంటావా? తీసుకో, ఫో."

అగ్గిపెట్టెతీసి కుర్రాడిచేతులో పెట్టాడు చెట్టియార్. చెట్టియార్ తిట్లలో ఆగ్రహం కాని, అసహ్యం కాని లేదు. అతను వాళ్ళని పలకరించే తీరే అంత.

"ఈ సోమరిపోతు వెధవల్ని చూడండి," లారీలో ఎత్తుగా వేసిన సమానుల మీద నిశ్చింతగా నిద్రపోతున్న ఇద్దరుమనుషుల్ని చూపిస్తూ అన్నాడు చెట్టియార్, "ఒరే కదలేరా, వాళ్ళని కొంచెం లేపరా బాబూ. మిమ్మల్ని చూసి బుద్ధయినా తెచ్చుకోమంటాను."

కొందరు కుర్రాళ్ళు వర్షంపడితే సామాన్లు తడవకుండా కప్పిన టార్పాలిన్ తాళ్ళని విప్పడం మొదలుపెట్టారు. ఒకళ్లిద్దరు. "ఇరులప్పా, కరుప్పయ్యా," అని నిద్రపోతున్న వాళ్ళని లేపడానికి ప్రయత్నించారు. గోపాలచెట్టియార్ రగిన బట్టతలని చేత్తో పరిచేసుకుని, తెల్లటిలాల్చీమీద జరీ కండువాని తడిమి చూసుకుని, సిల్కు అడ్డపంచె జారిపోకుండా ఇంకొకసారి బిగదీసి కట్టుకుని మందహాసం చేస్తూ, వేలుపిళ్లై దుకాణానికి దారి తీశాడు.

"నమస్కారం షావుకారుగారూ."

రోడ్డు కవతలి వైపునవున్న టీ'క్లబ్బు'లో నుంచి మునుసామి గౌండర్ చేతులు జోడించాడు.

"ఏం గిరాకీ, గౌండర్, అంతచేటు అరుస్తున్నావ్, టీనీళ్లు పోస్తావా?"

తమలపాకులు నమిలి నమిలి గారగట్టిన పళ్ళు ఎర్రటి పెదాల్లోనుంచి చూపిస్తూ వెకాకోళం చేశాడు చెట్టియార్. ఏదో విశేషం ఉండాలనుకుని రోడ్డుకిటుపక్కగా వెళ్ళాడు.

"ఏమయ్యోయ్, పెద్దమనిషీ, ఈసారి కూడా బాకీ వాయిదా వేసదామని ఎత్తు వేస్తున్నావేమో, కుదరదు." చెట్టియార్ కి హాస్యధోరణిలో మాట్లాడడం అంటే ఇష్టం. నిజానికి అతను బాకీగురించి ఆలోచించడమే లేదు. చెట్టియార్ ప్రతి శుక్రవారం అపరాలూ, కాయగూరలూ, చిల్లర సామానూ లారీలో తీసుకవచ్చి, ఏలుమలై కొండల ఎస్టేట్ల బజార్లలో చిల్లర షావుకార్లకి అమ్ముతూ ఉంటాడు. సరుకులకి వారం వారం ధర వసూలు చెయ్యడం పద్ధతిలేదు. అడపా తడపా, ఎప్పుడు వీలుగా వుంటే అప్పుడు పుచ్చుకోవడమే. బాకీల్లో కొంత భాగం రాకపోయినా నష్టం లేకుండా ధరలు నిర్ణయించుకు అమ్ముతుంటాడు.

"ఎంతమాట సెలవిచ్చారూ, ఈ వారం ఇచ్చేస్తానని చెప్పిం తరవాత మాట తప్పడానికి వీలవుతుందా?" అన్నాడు గౌండర్.

"ఇదెప్పటినుంచి మొదలుపెట్టేవ్ గౌండరయ్యా? అయితే ఇప్పుడు నువ్వు ఆడి తప్పనన్నమాట." గౌండర్ వీపు చరిచాడు చెట్టియార్. అతని వేళ్ల ఉంగరాల దొంతర్లు గౌండర్ ఎముకలకి గుచ్చుకున్నాయి. వీపు తడుముకుంటూ గౌండర్ అన్నాడు.

"కొంచెం టీ తాగిపొతారేమోనని పిలిచాను."

ఈసారి చెట్టియార్ కి నిజంగా ఆశ్చర్యం వేసింది. ఈ పిసినారి గౌండర్ టీ తాగమని అడగడమేమిటి, బాకీఅడిగీ అడక్కుండా చెల్లించేస్తా ననడమేమిటి! తమాషాకి టీనీళ్లు పోస్తావా అన్నాడుకాని నిజంగా తను గౌండర్ దుకాణంలో తాగుదామనికాదు. భోజన పానాలు తనెప్పుడూ వేలుపిళ్లై ఇంట్లోనే చేస్తాడని గౌండర్ కి తెలుసుకదా.

"అక్కర్లే, ఎందుకూ శ్రమ. నాకోసం వేలుపిళ్లయి చేసి ఉంచుతాడుగా" అన్నాడు చెట్టియార్.

"శ్రమేమిటి, తమలాంటివారికి ఆతిథ్యం ఇవ్వడం కుదరాలేకాని. తమదయ ఉంటే ఇకనుంచి సౌకర్యాలన్నీ నేనే చూస్తాను." కొంచెంసేపు ఆగి గౌండర్ మళ్ళీ అన్నాడు.

"సెందామరై చచ్చిపోయిందిగా."

"ఆ" తన చెవులు తనే నమ్మలేకపోయాడు చెట్టియార్.

"మొన్న శుక్రవారం నే వచ్చినప్పుడు బాగానే ఉంది. ఇంతలోకే ఇంత అన్యాయమా?"

"తమరు వెళ్ళిపోయిన మర్నాడు హఠాత్తుగా పోయింది.

"నే వెళతా." లేచాడు చెట్టియార్.

"వేలుపిళ్ళయి ఇంట్లోలేడు" అన్నాడు గౌండర్.

"ఎక్కడున్నాడు?"

"పోయిన అయిదురోజులుగా ఆ వినాయకుడి గుడిదగ్గిర ఏడుస్తూ పడిఉన్నాడు. పాపం సెందామరై చచ్చిపోడం పెద్దదెబ్బ."

గౌండర్ కులాసాకి కారణం ఇప్పుడు చెట్టియార్ కి అర్థమైంది. ఆ బజార్లో వేలుపిళ్లైకీ గౌండర్ కీ పోటీ. ఇద్దరికీ కిరాణా దుకాణం ఉంది. గౌండర్ టీ "క్లబ్బు" కూడా నడుపుతున్నాడు. అయినా అమ్మకంలో వేలుపిళ్లైదె పైచెయ్యి. వేలుపిళ్లై నమ్మకస్తుడనీ, న్యాయస్థుడనీ, మాటమర్యాద కలవాడనీ పేరు. గత మూడుసంవత్సరాలుగా చెట్టియార్ స్నేహం కలిశాక వ్యాపారం బాగా వృద్ధికూడా అయింది. అతనిపచ్చదనం గౌండర్ కి ఎప్పుడూ కన్నెర్రగా వుంటూనే వచ్చింది. ఇప్పుడు సెందామరైపోయి వేలుపిళ్ళయి ఏడుస్తుంటే పోటీ లేకుండా వ్యాపారం వృద్ధి చేసుకోడానికి కలలు కంటున్నట్లున్నాడు గౌండర్.

చెట్టియార్ వేలుపిళ్లై దుకాణంలో అడుగుపెట్టేసరికి పనికుర్రాళ్లూ, నలుగురైదుగురు ఎస్టేటు కూలీలూ కలిసి పచ్చీసు ఆడుకుంటున్నారు. చెట్టియార్ ని చూసి లేచినుంచున్నారు.

"దుకాణం తెరవనైనా లేదే" అడిగాడు చెట్టియార్.

"యజమాని తెరవొద్దన్నారు" అన్నాడు పనికుర్రాడు.

చెట్టియార్ వేలుపిళ్లై ఇంట్లోకివెళ్లి లోపలి ద్వారంలోనుంచి కొట్టులో ప్రవేశించాడు. కాబేజ్ కాలీఫ్లవర్, బీన్స్, బంగాళా దుంపలూ, ములక్కాడలూ – తను పోయిన



## పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యానుగురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.




# వేలుపిళ్లై

వారం ఇచ్చిన కాయగూరలన్నీ ఎండిపోతూ పడిఉన్నాయి. విప్పినమూటల్లో పప్పూ, బియ్యం ఎలకలు చెల్లాచెదరుచేశాయి. చెట్టియార్‌కి వేలుపిళ్లైని తలుచుకుంటే జాలి వేసింది. పనికుర్రాళ్ల మీద కోపంవచ్చింది. విసురుగా బయటకివచ్చి అరిచాడు.

"యజమాని కష్టాల్లోఉండి కొట్టుతెరవొద్దంటే గంగిరెద్దుల్లాగా తలఊకొట్టి వచ్చేసు ఆనుకొంటున్నారన్నమాట. ఈ కాయగూరలన్నీ ఎలా ఎందుకూ పనికిరాకుండా పోయాయో చూడండి" ఈపాటికి చెట్టియార్ రాక విని పంచాయతీ పెద్దలు కోళందవేలూ, ఆశీర్వాదం, కొండాయి, ఇంకా ఎస్టేటు కూలీల్లో పెద్దాచిన్నా వేలుపిళ్లై దుకాణందగ్గిర గుమిగూడేరు.

"కుర్రోళ్ల తప్పులేదు. విలుపిళ్లే పని మీరా కొట్టుతియ్యానని పట్టుబట్టికూసున్నాడు" అన్నాడు కొండాయి.

"ఇంత గంజినీల్లయినా పొట్టలో ఓసుకోకుండా గుడికాడ పడిగాపులు కాత్తన్నాడు సత్తాడో ఏమో," అన్నాడు కోళందవేలు.

"నిజంగానా?" అడిగాడు చెట్టియార్.

"నిజంకాపోతే అబద్దమేటి? ఎవురైనా కూడు అట్టికెత్తే సెత్తాడు. ఇంత టీతాగి సెట్టుకొత్తిన్నాడు."

"వినాయకుడిగుడి ఎక్కడో చూపించండి," అన్నాడు గోపాలచెట్టియార్.


అందరూ గుడివైపు బయల్దేరారు.

"ఈ గుడి వెపకానేకాదూ విలుపిళ్లేని దనలచ్మి వోరించింది" అన్నాడు ఎన్నాసిముత్తు.

"గుడేసేటి, సెందామరై అదుట్టం తేతేటి?" అన్నాడు కొండాయ్.

గోపాల చెట్టియార్ విని ఊరుకున్నాడు. మూడు నాలుగేళ్లగా అతను అనమలై ఎస్టేట్లలో వ్యాపారం చేస్తున్నాడు. గత మూడేళ్లల్లోనూ అతనికి వేలుపిళ్లైతో మంచి స్నేహంకుదిరింది. తనూ వేలుపిళ్లై మొదటిసారి కలుసుకోడం, వేలుపిళ్లై సెందామరైని తీసుకురావడం నాలుగయిదు నెలల తేడాలో జరిగాయి. సెందామరైకి పూర్వం వేలుపిళ్లైకి ఇంకొక పెళ్లాం ఉండేదట. వేలుపిళ్లై ఎన్నోసార్లు చెప్పిన పాతకథంతా చెట్టియార్ తలలో మెదిలింది.

వేలుపిళ్లై పది పన్నెండేళ్ళ క్రితం వరకూ ప్రోస్పెక్టు టీ ఎస్టేటులో కూలీగా పనిచేస్తూ ఉండేవాడు. ఒకసారి ఎస్టేటు



వెలుగు వాన

కండక్టరుతో మాటామాటా వచ్చి, "నువ్వెంత, నీపనెంత." అని పని మానేసి వ్యాపారంలో దిగేడు. వ్యాపారం అంటే గంధల మీదా వేమీదా కాదు. కొంపకింద ఉన్న పాల్గాటి సంతలో లక్ష్మీవారాలు అమ్మగా మిగిలిన ఉలిపాయ, చింతపండు, కాయగూరలూ కొని ప్రాస్పెక్టు ఎస్టేటు కూలీలకి లాభాలకి అమ్మేవాడు. అతనంటే కిటని కండక్టరుకి ఇంకా కంటకంగా ఉండేది. అనధికారంగా లైసెన్సు లేకుండా—దుకాణం పెట్టినందుకు అధికారులకి అప్పజెప్పుతానని బెదిరించాడు. కాని, ఇప్పుడున్న దుకాణం కండక్టరుకు జాడ చూచాయగా తెలియగానే మాయమైపోయేది. అంగడి చిన్న చేతి సంచీలో ఇరుక్కుపోయేది. తిరిగి కండక్టరు వెళ్లిపోగానే దుకాణం తయారు. ఇలా సాగుతున్నా అతని కిది నచ్చలేదు. అతనిమీద అభిమానం ఉన్న కొందరు కూలీలు ఎస్టేటు మేనేజరు దగ్గరికి పోయి ఇంకొక చిల్లర దుకాణం కావాలని విన్నపం చేసుకొన్నారు. వెలుపిళ్లైకి ఆ దుకాణం నడపడానికి అనుమతి ఇమ్మని కూడా కోరుకున్నారు. ఫలితంగా వెలుపిళ్లై మునుసామి గౌండర్ కి పోటీగా పెద్దబజార్లో అంగడి ప్రారంభించాడు.

ఇప్పటి ఉత్సాహం లేకపోయిందేమో కాని. వెలుపిళ్లై వ్యాపారం అప్పుడు కూడా లాభసాటిగా లేకపోలేదు. ఏడాది తిరగకుండా అతను పెళ్లి చేసుకున్నాడు. తరువాత మూడు నాలుగేళ్లలో భార్యకి మెడ నిండా బంగారపు వస్తువులు చేయించాడు. కంచి చీరలు కొన్నాడు. అద్దాలు అతికిన పందిరిపట్టిమంచం కొన్నాడు. రెండుమూడు కుర్చీలు చేయించాడు. వెలుపిళ్లైకి సిరి అబ్బడంలో తనపేరు చిరస్థాయి చేసుకోవాలని కోరిక పుట్టింది. పేరు శాశ్వతంగా నిలిచే దానం ఏదైనా చెయ్యడానికి నిర్ణయం చేసుకుని ఎస్టేటు కూలీలతో సంప్రదించాడు. వినాయకుని గుడి కావాలని అడిగారు కూలీలు. సరే అన్నాడు వెలుపిళ్లై. ఇలా డబ్బు దుబారా చెయ్యడం వెలుపిళ్లై భార్య పవనాళ్ కి నచ్చలేదు. పవనాళ్ ఇష్టంలేందే వెలుపిళ్లై ఏపని చెయ్యడానికి వీల్లేదు. అంగడి మీద వచ్చే ఆదాయం ప్రతి సాయంత్రం పవనాళ్ లెక్కలుకట్టి తీసుకుని దాచేది. ఇంటిపెత్తనం అంతా ఆవిడదే. అసలు ఆవిడ వెలుపిళ్లై తిండి బట్ట కూడా సరిగ్గా చూడదని వదంతి. అతను గడించిందంతా నగలకీ, బట్టలకీ, పుట్టింటివాళ్ళకీ ఖర్చు పెట్టేదట. దీంట్లో ఎంత నిజముందో దేవుడికే ఎరుక! ఒక్క మాట మాత్రం నిజం. వెలుపిళ్లై పవనాళ్ ఎప్పుడూ కీచులాడుకొంటూ ఉండేవారు. ఒకటి రెండుసార్లు పవనాళ్ మొగుడిమీద కోపగించి మూటా ముల్లే సద్దుకొని పుట్టింటికి పారిపోయింది. తిరిగి రెండు మూడు వారాల తరువాత వచ్చినప్పుడు వెలుపిళ్లై ఏలుకోనని భీష్మించి కూర్చున్నాడు. అప్పుడు ఎస్టేటు కూలీలు పంచాయతీ ఏర్పాటుచేసి. పవనాళ్ ని మందలించి ఇద్దరికీ రాజీ కుదిర్చారు.


పవనాళ్ తో వెలుపిళ్లై గుడి విషయం


డాక్టర్ డిగ్రీ పొందండి !
ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజీ ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ కు వ్రాయండి.
Indian Homeopathic College,
(AWM) Jullundur City.


నారసింహ లేహ్యము
బంగారుతో చేరినది. మేహము ... రక్తశక్తి, విస్తృతవరకు ... బలము రక్తవృద్ధి కల్గించును. ... సీసా రు 3 8 0 పోస్టేజి రు.1-1-
... అండకంపెనీ ఆయుర్వేద వర్మాకసి
పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.



స్టాకిస్టులు: వెంకటేశ్వర స్టోర్సు
గోల్ బంగళా, చామన్,
హైదరాబాద్ (A.P.)




ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు
మెసర్సు సీతారామ్‌జనరల్ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.


# వేలుపిళ్లై

కదిపినప్పుడు ఆవిడ విరుచుకుపడింది.

"నా ఇల్లు గుల్ల చెయ్యడానికి చూస్తున్నావు," అంది. "నా పిల్లలు నాశనమై పోతేచూసి ఆనందించాలనుకొంటున్నావు" అని అరిచింది. అప్పటినుంచి కొన్నాళ్లు అతనికి వేళకి స్నానానికి నీళ్ళుపెట్టడం, భోజనసదుపాయం చూడడం మానేసింది. ఇంకొక విషయం ఏదైనా అయితే వేలుపిళ్లై పట్టు విడిచేసేవాడు. ఇది దేవుడుతో పని. వినాయకుడి గుడికట్టిద్దామనుకున్న తరువాత తిరుగులేదు. తప్పు లెక్కలు చూపించి, కొందరు ఖాతాదారులతో లోపాయకారీగా ఒడంబడికలు చేసుకునీ, తన అవసరాలు తగ్గించుకొనీ, ఆదాచేసిన డబ్బుతో గుడి కట్టడం ప్రారంభంచేశాడు. చాలా కాలం వరకూ ఈ విషయం పరవాళ్ చెవిని పడనియ్యలేదు. చివరకి ఆవిడకు తెలిసినపుడు ప్రళయం బద్దలయింది. ఒకవారం రోజులు వేలుపిళ్లై టీ "క్లబ్బు"లో ఆకలి దప్పికలు తీర్చుకున్నాడు. ఆనాటినుంచీ వేలుపిళ్లై చేతిలో డబ్బులాగడం మానేసింది. అప్పటికి గుడి ఉపరిభాగం తయారైంది. నిజానికి దాన్ని గుడి అనడానికి వీల్లేదు. అసలు వేలుపిళ్లై సంకల్పం కూడా వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి, దాన్ని ఎండావానల నుంచి కాపాడేందుకు చిన్నగోపురం కడదామని. అందుకు అనుగుణంగా ముందుగోపురం లేచింది. మధురైనుంచి నలుగురు శిల్పుల్ని పిలిపించి పని పూర్తిచేయించాడు వేలుపిళ్లై. చిన్నకొండ మీద వంద అడుగులు చదునుచేసి ఆరడుగుల చదరంలో గోపురాన్ని లేవదీశారు. మూడడుగుల ఎత్తున అరుగు; దానిమీద నలుగు రాతిస్తంభాలు; ఆ స్తంభాలమీద చిన్నగోపురం. గోపురం మీద రంగురంగుల విగ్రహాలు; శివుడు, వినాయకుడు, నంది, మూషికం, ఏనుగులు. ఆ విగ్రహాలకింద పెద్ద అక్షరాలతో "వేలుపిళ్లై ధర్మం" అని చెక్కడం. దాని పక్కన దానంచేసిన సంవత్సరం, తేదీ. రోజూ నాలుగయిదు సార్లు వెళ్లి తనపేరు చూసుకుని మురిసిపోయేవాడు వేలుపిళ్లై. ఇంతవరకూ వచ్చినతరువాత విగ్రహం ప్రతిష్ఠించడానికి డబ్బులేకపోవడం అతన్ని క్రుంగదీసింది.

విగ్రహం ప్రతిష్ఠించడం అంటే మాటలతో పనికాదు అన్నారు, అతను సంప్రదించిన బ్రాహ్మణులు. వినాయకుని ప్రతిష్ఠ శాంతి కోరుతుంది. నాలుగయిదు వేల రూపాయలైనా కావాలి. తనదగ్గిర పట్టు



'ఈనో' మరియు 'ఫ్రూట్ సాల్ట్' అను మాటలు రిజిష్టరు చేయబడిన ట్రేడు మార్కులు
గ్రూప్ లేబొరెటరీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

# వేలుపిళ్లై

కుని పది రూపాయలైనా లేవు. విచారంతో కృశించిపోతున్న వేలుపిళ్లైకి ఎవరో ఒక ఉపాయం చెప్పారు. ఒకసారి ప్రతిష్ఠించిన విగ్రహాన్ని దొంగిలించి తీసుకువచ్చినట్లయితే శాంతి అవసరంలేదు. అందరి మంచి కోసం చేసినపని దొంగతనంలోకి లెక్కకి రాదు. పైగా, గర్భగుడిలో విగ్రహాన్ని దొంగిలించడంలేదు. ఏ పెద్ద శివాలయంలోనో బయట నిరాదరణగా పడిఉన్న విగ్రహాన్నే ఎరకుంటున్నాడు. గుండె దిట్ట పరుచుకుని కొన్నత్తూరు శివాలయం ఆవరణలో వినాయక విగ్రహాన్ని తీసుకురావడానికి నిశ్చయం చేసుకున్నాడు. దానికి మాత్రం తక్కువ అవుతుందా? ముగ్గురు నలుగురు తోడులేకుండా రాత్రిపూట విగ్రహం సంగ్రహించడం వీలయే పనికాదు. శాంతి అక్కరలేకపోయినా సాధారణంగా, శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించడానికీ, బీదసాదాకి అన్నదానం చెయ్యడానికీ వెయ్యి పదిహేనువందలకి తక్కువగాదు. తల ఆలోచనలతో బద్దలు చేసుకున్నాడు వేలుపిళ్లై.

తనకున్న ఆస్తిఅంతా పెళ్ళాం మెళ్ళో ఉంది. నగలు తాకట్టుపెట్టి ఈ సమయంలో ఆదుకుంటే నెమ్మదిగా విడదీసుకోవచ్చు. పవనాళ్ ఒప్పుకుంటుందనే ఆశలేదు. శుభకార్యంకోసం చిన్న అబద్ధం ఆడడంలో తప్పులేదని సమాధానపడ్డాడు వేలుపిళ్లై. మంచి పొలం అమ్మకానికి ఉందనీ, కొనడానికి అప్పుగా రెండువేలు అవసరంగా కావాలనీ పవనాళ్ తండ్రి రాసినట్టు జాబు రాసి పోస్టు చేశాడు. మర్నాడు పవనాళ్ ఉత్తరం చదివి వినిపించమన్నప్పుడు, అప్పు దగ్గిర ఆపి కోపం అభినయించాడు. ఆనాడూ మర్నాడూ పవనాళ్ అతనికి తియ్యటి మాటలు చెప్పింది. అతను స్నానం చేసి వప్పుడు వీపు రుద్దింది. తమలపాకులకి సున్నం రాసి ఈనెలు తీసిఇచ్చింది ఎన్నో విధాలుగా అతన్ని సుముఖుణ్ణి చేసుకోడానికి ప్రయత్నించింది. బెట్టుచేసి చివరికి నగలు తాకట్టు పెట్టడానికి సమ్మతించాడు వేలుపిళ్లై.

నగలు చేత బట్టుకుని ముగ్గురు నమ్మిన స్నేహితులతో వేలుపిళ్లై కొన్నత్తూరు ప్రయాణం అయ్యాడు. దారిలో పొల్లాచీలోని మార్వాడీదగ్గర నగలు తాకట్టుపెట్టి, డబ్బు అడ్డపంచె జారిపోకుండా పెట్టుకున్న వెడల్పాటి తోలుబెల్టుకి ఉన్న రహస్యపు అరలో దాచుకున్నాడు. మళ్లీ నలుగురూ ప్రయాణం సాగించారు. కొన్నత్తూరు చేరుకునే సరికి రాత్రి పదకొండుగంట లయింది. సరాసరి శివాలయానికి పోయి వినాయకుని విగ్రహాన్ని పెకలించి భద్రపరుచుకుని బయటపడ్డారు. అంతా సవ్యంగా జరిగిపోయిందని నలుగురూ సంతోషంగా కబుర్లాడుకుంటున్న సమయానికి తమపక్కనుంచి ఎవరో దూసుకుపోయారు. వెనక కొంచెం దూరంలో కొందరు, "దొంగ, దొంగ, పట్టుకోండి" అని అరుస్తూ తరుముతున్నారు. వేలుపిళ్లైకీ స్నేహితులకీ పరిస్థితి అర్థమైంది. తామూకూడా పలాయనం చిత్తగించడం ఉత్తమం అనిపించింది. స్నేహితులు ముగ్గురూ యౌవనంలో ఉన్నవాళ్ళు, బాగా పరిగెత్తగలిగారు. వేలుపిళ్లైకి యాభై దాటి దేహదార్ఢ్యం సన్నగిల్లింది. దానికి తోడు చేతిలో బలువైన వినాయకుడి విగ్రహం. కొన్ని గజాలు వెళ్లేలోపలే అతనికి ఆయాసం వచ్చేసింది. పరుగు మానేసి ఇటూ అటూ పరికించి చూశాడు. వీధి మురికికాలవకి అవతలవైపున గాలికి ఎగిరిపోయేలా ఉన్న గుడిసె చూచాయగా కనిపించింది. ఏమయితే అయిందని దాంట్లో దూరాడు. గుడిసెలోపలికి పోలేదు. తరుముకునివస్తున్న జనం గుడిసె దాటిపోయిన కొంతసేపటికికాని అతను ఏమీ చెయ్యడానికి ధైర్యం చెయ్యలేదు. నెమ్మదిగా బీడీ అంటించి, అగ్గిపుల్ల వెలుగులో గుడిసెని పరిశీలించడానికి ఉపక్రమించాడు. ఏమీ అంతుపట్టకుండానే అగ్గిపుల్ల ఆరిపోయింది. బీడీ ఎగపీల్చి ఆ కాంతిలో ఆకారాలు గుర్తుపటడానికి ప్రయత్నించాడు. కొంతసేపటికి విసుగుపుట్టి గుడిసెలో అటూ ఇటూ తిరగడం ప్రారంభించాడు. గుడిసెమూలనుంచి ఆడగొంతు అడిగింది.

"ఎవరు నువ్వు?"

ఆ గొంతులో తొందరకాని భయంకాని లేవు. వేలుపిళ్లైకి కొంత ధైర్యం వచ్చింది.

"ష్, మాట్లాడకు," అన్నాడు.

ఈసారి అగ్గిపుల్ల వెలిగించి, "దీపం ఎక్కడ?" అని అడిగాడు.

"దీపంలేదు," అంది గొంతు.

వెలిగించిన అగ్గిపుల్ల ఆమె మొహందగ్గిర ఉంచి అడిగాడు.

"నువ్వొక్కదానివేనా ఉంటేది?"

"అవును."

అగ్గిపుల్ల ఆరిపోయింది. వేలుపిళ్లై ఇంకొకటి వెలిగించలేదు. చీకట్లో తన కథ చెప్పేడు. రాత్రికి ఒకమూల పడుకోనిస్తే మర్నాడు వెళ్ళిపోతానన్నాడు.

"ఒకమూల పడుకొని ఉండడు. వచ్చేగా, పెందామరైకాగిట్లో బిగదీసుకుని గడిపి ఉంటాడు. ముసలాడు సరిగ్గా చెప్పడు."

(55 వ పేజీ చూడండి)

పెరీరా వారి

షిమార్

కుటుంబానికంతా
ఉపయోగపడు దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును

వ్యాపార వివరములకు వ్రాయండి
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మద్రాసు-7

5276

## తరచుగ మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కి ప్రమాదకరమైనచిహ్నము. శరీరాన్ని గుల్లచే కసేకారకుండా యీ వ్యాధి. తనబందంలో చిక్కి వారివి ఆరోజుకారోజు మృత్యువుకు ఆవహ చేయును. ప్రథమదశలో శారీరక మానసిక బలకు యుద్యగించకుండుట, పదుములో వా చూపు మాంద్యము, కాళ్లల్లో తిమ్మిరి, నరవ బలహీనతతో యీ వ్యాధి పొడచూపును. లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే చికిత్స చేయించకున్నచో అధికదాహం, అ గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ పగుళ్లు తూకంతగ్గడం, శరీరమంతా పోట్లు, నొప్పులు, కంటిపొరలు, క్షయ, గడ్డలు, పుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధ యెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌చారమ్" మాత్రలు వాడి, అనేక మంది తమబాధల నుండివిమోచనపొంది మృ కరాళమునుండి రక్షింపబడిరి, "వీనస్ చార శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనాని విధానప్రకారం అమూల్య ఓషధుల, శాకమ ముల, ద్రావణిక క్షారముల సారముతో త తైనవి. "అమిత దాహం తగ్గి.... పలుమ మూత్రవిసర్జనచేయు అవసరము, 2 తే రోజులలోనే మీకు చాలాభాగము నివారణగ కొద్ది రోజులలోనే మీకు వగావికిపైగా వ్య చేకూరినట్లనిపించును. "వీనస్ చారమ్" వ్యయముతో, సుఖముగా, తేలికగా పే వచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు. విరా ముతో నుండే అవసరంలేదు. రోగులు పుష్టి మైన ఆహారము తినేందుకై రోగుల యి కటికంటే యెక్కువరకాల ఆహారపదార్థ తినికొనవచ్చును. వివరములు గల ఇంగ్లీషు పత్రములు అడిగినచో ఉచితముగా పంపబడ

ధర: 50 మాత్రల సీసా రు. 6-75
ప్యాకింగు పోస్టేజి ఉచితము.
లభించు స్థలము:

Venus Research Laboratory (A.P
P. O Box No. 587, Calcu

# ★ వేలుపిళ్ళై ★

(29-వ పేజీ తరువాయి)

గోపాల చెట్టియార్‌కి ఇంత విచార సమయంలో కూడా నవ్వొచ్చింది. తన చుట్టూ ఉన్నవాళ్ళంతా వేలుపిళ్ళై గురించీ, సెందామరై గురించీ ఏవేవో మాట్లాడుతున్నారు. అతనుమాత్రం ఏమీ వినడంలేదు. మళ్ళీ అతని ఆలోచనలు వేలుపిళ్ళై ఎన్నోసార్లు తనకి చెప్పిన స్వీయకథమీదకి మళ్ళాయి.

సెందామరైని తీసుకువచ్చి ఇంట్లో పెట్టుకునే ధైర్యం లేకపోయింది వేలుపిళ్ళైకి. పొల్లాచీలో చిన్న ఇల్లు కుదిర్చి ఉంచాడు. రెండు రోజులకీ మూడు రోజులకీ ఏదో సాకుమీద పొల్లాచీవెళ్తూ ఉండేవాడు. ఒక్కొక్కప్పుడు కొండకింద కిపోతున్న ఏ లారీ డ్రైవరు చేతిలోనో రూపాయో అర్థో పెట్టి రెండో కంటికి తెలియకుండా పోయి వచ్చేవాడు. ఇది క్షేమంకాదని అతనికి తెలుసును. కాని దానిగురించి ఆలోచించి బుర్ర పాడుచేసుకోలేదు. జరిగినన్నాళ్ళయినా సుఖం అనుభవించాలిగదా!

వేలుపిళ్ళై మోసంచేసి నగలు చేజిక్కించుకున్నాడని తెలుసుకోడానికి పవనాళ్‌కి ఆట్టేకాలం పట్టలేదు. ఈసారి అతనికి వంట చెయ్యడం మానెయ్యడమే కాకుండా ఏడుపులూ పెడబొబ్బలూ మొదలుపెట్టింది. దారినపోయే వారందరితోనూ ఫిర్యాదు చేసింది. చుట్టుపక్కలవాళ్ళు చూడకుండా మొగుణ్ణి అడపాతడపా చీపురుతో మొత్తింది. ఇది జరిగిన రోజునే వేలుపిళ్ళై పరారి అయిపోయేడన్నారు. నిజానికి అతను సెందామరైతో పొల్లాచీలో కులుకుతూ కూచున్నాడు. వారం రోజుల తరువాత తిరిగి ఎస్టేటుకి వచ్చినప్పుడు పవనాళ్ ఇంట్లో లేదు. అంగడిలో మిగిలిన కొస్తా కూస్తా మూటగట్టుకుని పుట్టింటికి పోయింది. వేలుపిళ్ళైకి నెత్తిమీంచి పెద్ద బరువు దింపినట్లయింది. "ఈ ముండ తిరిగి రాకపోతే బాగుణ్ణు," అనుకున్నాడు. ఆ తలపులో సౌఖ్యాన్ని అనుభవించకుండానే దుకాణం పరిస్థితి అతని కళ్ళముందు నిలిచింది. అమ్మడానికి కొట్లో ఒక్క సామాను లేదు. పందిరి పట్టిమంచం మినహాయించి ఇంట్లో ఒక్క వస్తువు లేదు.

"ఆ శుక్రవారం నేను తటస్థపడకపోతే ఏం చేసేవాడో," అనిపించింది గోపాల చెట్టియార్‌కి ఇప్పుడు. పైన మబ్బులు కమ్ముకు వస్తున్నాయి. ఉండుండి చిన్న తుంపరకూడా పడుతున్నట్టుంది. చెట్టియార్ నడక వేగం హెచ్చించాడు.

"గుడి ఇంకా ఎంతదూరం?" అన్నాడు.

"ఇదో వచ్చేసేం. అమలుపు తప్పితే అగుపిస్తది," అన్నాడు కొండాయి.

చెట్టియార్ తిరిగి వేలుపిళ్ళై గురించి ఆలోచించడం మొదలుపెట్టేడు.

ఆ శుక్రవారం తను బాకీలు వసూలు చేసుకోడానికి వాల్‌పాక్కై వెళుతున్నాడు. లారీ రేడియేటర్‌లో నీళ్ళు మరుగుతున్నట్టనిపించి, మాయిద్దాముని దారిలో ప్రాస్పెక్టివ్ ఎస్టేటు బజారులో ఆగాడు. అదే తను వేలుపిళ్ళైని మొదటిసారి కలవడం. వేలుపిళ్ళై తనూ బీడీలు వెలిగించి కొండకోడ్డు పక్కన తూముమీదకూర్చుని పాత స్నేహితుల్లాగ గంటల తరబడ కబుర్లాడుకోవడం చెట్టియార్‌కి బాగా జ్ఞాపకం ఉంది. తన కథంతా చెప్పాడు వేలుపిళ్ళై. చెట్టియార్‌కి జాలిపుట్టింది. వేలుపిళ్ళై మీద అభిమానం కలిగింది, నమ్మకం కుదిరింది.

"మంచి ముండాకొడుకు," అనుకున్నాడు చెట్టియార్. బట్టతలమీదపడ్డ వర్షపు చినుకుని ఎడంచేత్తో తుడుచుకుంటూ.

"పిళ్ళైకి సామాను అప్పిచ్చి వ్యాపారం నిలబెట్టడంతో స్నేహం మొదలయినా, సెందామరై వల్లే కదా ఇన్నిసార్లు నేను కొండమీద కొచ్చేది."

పాతజ్ఞాపకాలు ఇంకా అతన్ని వెంటాడాయి.

సెందామరైని కలవకముందు చెట్టియార్ అప్పుడప్పుడూ బాకీలు వసూలు చేసుకోడానికి కొండమీదికి వచ్చినప్పుడు పిళ్ళై ఇంట్లో భోజనంచేసి పోతూండేవాడే కాని, ఇప్పటిలాగ ప్రతివారం సామాన్లతో తనూ ప్రత్యక్షమయ్యేవాడు కాదు.


"దిటమైనముండ, అందర్నీ మంచిచేసుకుంది."

సెందామరై గురించి ఆలోచించకుండా ఉండలేకపోయాడు చెట్టియార్.

సెందామరై దుకాణంమీద నవ్వులొలక బోస్తూ కూర్చోవడం, చిన్నా పెద్దా వేళాకోళాలాడుతూ గంటలతరబడి కొట్టుచుట్టూ మూగిఉండడం, ముసలితొక్కులు సహితం సెందామరై చేతివేళ్ళని తాకుతూ బీడీలు అందిపుచ్చుకోడానికి అక్కర్లేకపోయినా కొనుక్కోడం—అంతా అతని కళ్ళకు కట్టినట్టయింది.

"నిజంగా దీని తెలివితేటలవల్ల సెగ్గొచ్చింది కాని పవనాళ్ అలావిరుచుకు పడినందుకు ఇంకోక తెరిప్పకోగలడా?" అనుకున్నాడు.

సామానుతో పుట్టింటికి పోయిందితరువాత పవనాళ్ యథాప్రకారం రెండువారాలకో మూడువారాలకో తిరిగి వేలుపిళ్ళైదగ్గరకి వచ్చెయ్యలేదు. రెండుమూడు నెలలకికూడా రాలేదు. ధైర్యంచేసి వేలుపిళ్ళై సెందామరైని ఎస్టేటుకి తీసుకొచ్చాడు. ఈవిషయం విన్న పవనాళ్ ఒకనాడు తండ్రిని వెంటబెట్టుకొని దెబ్బలాటకిదిగింది. వేలుపిళ్ళైగుండె జారిపోయింది. సెందామరై పంచాయతీ ఏర్పాటు చేయించమంది. చెప్పకుండా



చిత్రం: కె. రామకృష్ణరావు, బందరు.

# వేలుపిళ్లై

చెయ్యకుండా పారిపోయిన పరనాళ్‌ని వేలుపిళ్లై ఏలుకోవలసిన అవసరం లేదని పంచాయతీ తీర్పు చెప్పింది. విడాకుల సందర్భంలో ఆనవాలు ప్రకారం ఇరవై అయిదు రూపాయలు పరిహారం కూడా వేలుపిళ్ళై మొదటి భార్యకి ఇవ్వనక్కర్లేదని చెప్పింది. పరనాళ్ పుట్టింటికి పారిపోయినప్పుడు తీసుకుపోయిన సామానులే విడాకుల పరిహారానికి చెల్లుబెట్టింది.

"సెందామరై ముండ చెప్పించిన తీర్పు కాటికి కాళ్లు చాచుక్కూచున్న ముసలాళ్ళకూడా అది ఆడింది ఆట, పాడిందిపాట." అనుకున్నాడు చెట్టియార్.

"అయినా పరనాళ్ గయ్యాళిముండ దాని కవ్వలసిందే."

చెట్టియార్ సెందామరైకి పక్షపాతం చూపించకుండా ఉండలేకపోయాడు. బిగువైన రవికలోనుంచి పొంగిచూసే సెందామరై చనుకట్టూ, ఆప్యాయత ఒలకబోసే పెదిమల సొంపూ, మంచి చెడ్డలు ఆలోచించనివ్వని వన్నెని కౌగిలింతా, మగతనాన్ని కలతపెట్టే పొంగు యౌవనం అతనికి జ్ఞాపకం వచ్చాయి. ఈ సమయంలో ఇటువంటి ఆలోచనలు రావడం అతనికి సిగ్గు వేసింది.

"అడిగో ఏలుపిళ్లే" అన్నాడు కొళంద వేలు, దూరంగా కనిపిస్తున్న వినాయకుడి గుడిమెట్లుమీద ఆనుకునికూచున్న వేలుపిళ్ళైని చూపిస్తూ.

మాసిపోయిన గుడ్డలూ, చింకితలా, దట్టంగా పెరిగిన గడ్డం, చిక్కిపోయిన శరీరం—వేలుపిళ్ళై ఆకారం చెట్టియార్‌ని భయపెట్టింది. సెందామరై పోవడం వేలుపిళ్ళైని ఇంత కదిలించివేస్తుందని అతను ఊహించనైనా లేదు. సెందామరైమీద కోపం వచ్చింది.

"కృతఘ్నురాలు" అనుకున్నాడు.

"పిచ్చెత్తేలాఉంది యీడికి" ఆశీర్వాదం వేలుపిళ్ళైని చూపిస్తూ, అన్నాడు.

"పిచ్చేమరి నిచ్చేపంలాటి పరనాళ్‌ని తగిలేసేడు. ఈ ముండకోసం రేత్తిరీ పగలూ ఒకే ఏడుత్తున్నాడు. పోద్దాం," అన్నాడు కొళందవేలు.

"ఎర్రిమాలోకం. ఊరంతా గోలెడతన్నా దానియిసయం ఈడికాడికిరానేదు"

అన్నాడు ఎన్నాసి ముత్తు.

కొండాయి, ఎన్నాసి ముత్తు చెయ్యి రహస్యంగానొక్కి, "ముందూ వెనకా చూసుకోనక్కర్లేదూ" అన్నట్టు గోపాల చెట్టియార్ ఉన్నాడని కళ్ళతో సంజ్ఞ చేశాడు. చెట్టియార్ ఇదికనిపెట్టాడు.

"అయినా అది ఒచ్చినాకానేకాదూ ఏలుపిళ్లే ఒక్క ఎలుగు ఎలిగేడూ. అణ్ణికూడా బాగా నూక్కునేది" అన్నాడు ఎన్నాసి ముత్తు చెట్టియార్‌కి వినబడేలా.

"నిజంగా పిళ్ళైని దద్దమ్మనిచేసి ఆడించిందీముండ" అనుకున్నాడు చెట్టియార్.

చుట్టుపక్కల ఆవేశంలో అతను మునిగిపోయాడు.

"ఈ దొంగముండ వచ్చిపోయినందుకు అమాయకుడు ఇల్లా ఒళ్ళు గుల్లచేసుకుంటుంటే చూస్తూ ఊరుకోలేను. దానిసంగతి బయటపెట్టేస్తాను" అనుకున్నాడు.

"మీరందరూ ఇంటికిపొండి, పిళ్ళైని నేను తీసుకొస్తాను" అన్నాడు తక్కినవాళ్ళవైపు తిరిగి.

చెట్టియార్‌ని చూసి భోరున ఏడ్చేడు వేలుపిళ్లై.

"పెద్దవాడివి నువ్వే ధైర్యంగా ఉండకపోతే ఎలాగ" గుండెలమీద ఒరిగిన వేలుపిళ్లై ముసలివెంట్రుకలు నిమురుతూ చెట్టియార్ అన్నాడు.

"అదిలేకుండా నేను బతికేంలాభం" ఏడ్చాడు వేలుపిళ్ళై.

"ఛా, ధైర్యంగా ఉండాలి" అన్నాడు చెట్టియార్.

"దేవుడు నన్నుకూడా తీసుకుపోతే బాగుణ్ను. ఒక్కణ్ణి చేసిపోయాడు."

"ఆడదానిగురించి ఇంత దిగులైపోకూడదు పిళ్లై." అన్నాడు చెట్టియార్.

"అది అందరిలాటి ఆడది కాదు."

ముక్కు చీదుకున్నాడు వేలుపిళ్లై.

"పిళ్ళై—". అన్నాడు చెట్టియార్.

అతని గొంతు ధ్వని మారింది. గంభీరంగా అన్నాడు. వేలుపిళ్లయి ఏడుపుమానేసి ఆశ్చర్యంగా చూశాడు.

"నువ్వు ఉట్టి అమాయకుడివి. సెందామరై గురించి ఇంత బాధపడవలసిన అవసరం లేదు. తనగుణం తెలిస్తే-"

"చెట్టే నువ్వుకూడా ఇలా మాట్లాడుతున్నావా?" వేలుపిళ్ళయి అడ్డు తగిలాడు," కూలీ వెధవలమాటలు నమ్ముతున్నావా?"

"కాదు, పిళ్ళయి, నిజంగా సెందామరై—"

"పోయిన నాలుగయిదు రోజుల్నుంచీ ఈ వెధవలంతా నాకు చెప్పొచ్చిందిదే. నీకుకూడా బోధించేరన్నమాట. దొంగ వెధవలు, నీతిలేని వెధవలు."

వేలుపిళ్లయి తుపుక్కున ఉమ్మిఅన్నాడు.

"అది బతికుండగా ఒక్క వెధవకీ నోరెత్తడానికి గుండె లేకపోయాయి. ఇప్పుడు వాగుతున్నారు. చూడలేని వెధవలు."

"పిళ్ళయి—," ఏదో అనబోయి ఊరుకున్నాడు చెట్టియార్.

"నీకేం నూరిపోసేరో నాకు తెలుసును, సెందామరై నాకన్ను కప్పి నలుగురితోటీ పోయేదట! నువ్వు నమ్ముతావా, చెట్టీ," దీనంగా అడిగాడు వేలుపిళ్లయి.

"నమ్మను."

తన జవాబు తనకే ఆశ్చర్యపరిచింది.

"దాన్ని ఆడిపోసుకున్నవాళ్ల నోరు పడిపోతుంది," అన్నాడు వేలుపిళ్లయి.

చెట్టియార్ ఆలోచనలోపడి మౌనంగాకూర్చున్నాడు. కొంతసేపు ఊరుకుని వేలుపిళ్ళై అన్నాడు.

"అది నా ఇంట్లో అడుగుపెట్టేకానేకాదు చెట్టీ నా దశ తిరిగింది. అంతకుముందు నేనే సుఖం ఎరుగుదును?

"నిజమే", అన్నాడు చెట్టియార్.

వేలుపిళ్ళై పరనాళ్‌తో నరకయాతన పడ్డాడు. ప్రయోజకుడయి ఇంత సంపాదిస్తూ నాలుగూ అనుభవించలేకపోయాను. సెందామరై అతని సంసారాన్ని చక్కదిద్ది ఒక దారికి తెచ్చింది. దుకాణం మీద కూర్చుని వ్యాపారం వృద్ధి చేసింది. అందర్నీ మంచి చేసుకుని అతనికి నలుగురిలో ఒక స్థానం సంపాదించిపెట్టింది. అతనికి అవసరాలన్నీ తీర్చింది. సెందామరై పోయినందుకు వేలుపిళ్ళై పడుతున్న వేదన చెట్టియార్‌కి ఇప్పుడు అర్థమైంది.

"పోనీ అది అటువంటిదే అనుకో, దానిజోలి వీళ్ళకెందుకూ?" మళ్ళీఅందుకున్నాడు పిళ్ళై, "నాలాటి ముసలాడికి వయసులోవున్నది దొరికిందని వీళ్ళ కడుపుమంట."

నిజంగా వేలుపిళ్ళై పైకి కనిపించేటంత అమాయకుడా అన్న అనుమానం కలిగింది చెట్టియార్‌కి. సెందామరైగురించి తను చెప్పదలుచుకున్నది అతనికి తెలియదా? తెలియజెప్పడానికి అందరికీ ఎందుకు ఇంత ఆరాటం? దానివల్ల వేలుపిళ్ళైకి కలిగే లాభం ఏమిటి? ఇప్పుడు నిజం తెలుసుకోడంవల్ల అతను సెందామరైతో అనుభవించిన శాంతి, భోగాలు కాకపోతాయా? పాపం, సెందామరై మాత్రం ఏం చేస్తుంది? యాభై అయిదేళ్ళ ముసలాడితో కాపురంచేసి సుఖపెట్టింది. వేలుపిళ్ళై కృతజ్ఞుడై ఉండాలి. అంతకి మించి సెందామరై గురించి గోపాల చెట్టియార్ ఆలోచించదలుచుకోలేదు.

"పిళ్ళై, ఆకలేస్తూంది, ఇంటికి పోదాం పద," అన్నాడు. వేలుపిళ్ళై లేచి నుంచున్నాడు. ఇద్దరూ బజారువైపు నడక సాగించారు.

కాంఫరాల్
బిళ్లలు
అజీర్ణ విరేచనములు, నీళ్లవిరేచనములు, కలరాకు అమోఘముగాపనిచేయును
అన్నిషాపులలో దొరకును
కాంఫరాల్ లేబరేటరీ, పాలకొల్లు